# సామాజిక న్యాయానికి అంబేద్కర్ మార్గదర్శకం



**కాగజ్నగర్:** సామాజిక న్యాయానికి అంబేద్కర్ మార్గదర్శకమని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొంగ సత్యనారాయణ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం కాగజ్నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, బీఆర్ఎస్ కాగజ్నగర్ మండల అధ్యక్షుడు పర్వతి అంజన్న, బట్టుపల్లి సర్పంచ్ రాజేందర్, పార్టీ నాయకులు రామిళ్ల రమేష్, ఎన్.సత్యం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన బాటలో పయనించాలి

**సత్తుపల్లి:** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో



ప్రతిఒక్కరు పయనించాలని సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండలంలోని కందుకూరు గ్రామంలో బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాముఖ్యతపై ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. యువత అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అంబేద్కర్ నినాదాలతో కందుకూరు గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమంలో గొర్ల ప్రభాకర రెడ్డి, తుమ్మూరు వెంకటరెడ్డి, నాగరాజు, బూరుగు కృపా, సామెలు, నాగ శ్రీను, ఇసాఖ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంతోనే దేశ ఐక్యత

## ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్నగర్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే



దేశంలో ఐక్యత ఉందని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కాగజ్నగర్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే ప్రస్తుతం భారత దేశం అవిచ్ఛిన్న భూభాగంగా నిలిచిందని తెలిపారు. సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణకు రాజ్యాంగం మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హిందూ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**కౌటాల:** మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించనున్న భవ్య హిందూ మహా సమ్మేళనం సభను విజయవంతం చేయాలని కరీంనగర్ విభాగ్ సహ కార్యవహ రంగస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రతి హిందూ బంధువు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.



దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సాధు, సంతులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షుడు కుర్సింగా దౌలత్ జీ, ఉపాధ్యక్షుడు అనిల్ జీ, ఎల్క సత్యనారాయణ, యాదగిరి జీ, రాచకొండ సాయి, తిరుపతి చారి జీ, తిరుపతి రెడ్డి, ఖండ్ కార్యవహ ప్రభీర్ కుమార్ మండల్, కౌటాల ఉప మండల్ ప్రముఖ్ ఏల్ములే దత్తు జీ, జిల్లా శారీరక్ ప్రముఖ్ నగేష్ జీతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి

**ఆదిలాబాద్:** భారత దేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చి దిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ తదితర నాయకులతో కలిసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించిన



అంబేద్కర్ గొప్ప విజనరీ నాయకుడని, సామాజిక న్యాయం కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా లభించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో వివక్షను నిర్మూలించి అందరికీ న్యాయం అందేలా కృషి చేయడమే అంబేద్కర్కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని, విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, డీసీసీబీ మాజీ చైర్మన్ భోజా రెడ్డి, లైబ్రరీ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**నేరడిగొండ:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని వడూర్ గ్రామంలో మంగళవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం,



సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ ప్రతిపాదించిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. దేశానికి ఆయన అందించిన రాజ్యాంగంతోనే ప్రస్తుతం ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**సత్తుపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి ప్రతీక అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పోస్టాఫీస్ సమీపంలోని మెయిన్ రోడ్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ



సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదే చెన్నారావు, సీనియర్ నాయకుడు చల్లగుళ్ల రావు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆదిలాబాద్:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పాయల శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూషలు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే దేశ ప్రజలకు సమానత్వం, స్వాతంత్ర్యం వంటి హక్కులు లభించాయని పేర్కొన్నారు. యువత ఆధునిక సాంకేతిక రంగాల్లో రాణిస్తూ సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ బాధితులకు



త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ దళిత వర్గాలు విద్య, ఉద్యోగాలు తదితర రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు గ్రూప్–2లో విజయం సాధించిన అవినాష్ను సన్మానించారు. అలాగే రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనతోనే దేశాభివృద్ధి సాధ్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల:** రాజ్యాంగ నిర్మాత, సమానత్వ సమాజం కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, వివిధ బీసీ సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ ఎ.భాస్కర్,



ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రావు తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు సదా స్మరణీయమని అన్నారు. సమాజంలో సమానత్వం, మహిళల అభివృద్ధి, కుల,మత భేదాలు లేకుండా అందరూ సమాన పౌరులుగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. విద్యాభివృద్ధికి ఆయన అత్యంత ప్రాధాన్యత



ఇచ్చారని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగం ప్రపంచంలోని పలు దేశాల రాజ్యాంగాల ప్రేరణతో రూపొందించబడిందని, నేడు భారతదేశ పరిపాలనకు బలమైన పునాది అయిందని అన్నారు. డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ అంబేద్కర్ విశ్వ మానవతావాది అని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు కల్పించడం, కార్మికులకు 8 గంటల పని విధానం అమలు, ప్రతిఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం వంటి కీలక సంస్కరణలకు అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బీర్పూర్ శ్రీనివాస్ రచించి, మామిళ్ళ లచ్చన్న ఆలపించిన అంబేద్కర్ గీతాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నాటకాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహకాలు అందజేశారు. అంతకుముందు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మేయర్ దర్ని మధుకర్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తాండూర్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తాండూర్:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ ప్రాంగణంలో మండల అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జాడిపోషం, ఉపాధ్యక్షులు దుర్గం గంగారాంలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ద్వారా లభించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యతప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ ఆలోచనలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. అదే విధంగా మండలంలోని శ్రీ ఇంక్లైన్, మాదారం, కాసిపేట గ్రామాల్లో ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు మురళీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ జెడ్పిటిసి ఎస్ బానయ్య, సర్పంచులు, నాయకులు మామిడాల రాజేష్, కోరల శంకర్, కామని శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలుక రాంచందర్, వేల్పుల శంకర్, దుర్గం శ్రీనివాస్, గొర్లపల్లి విజయ్, దుర్గం లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, చిలువేరి శేషగిరి, పాగిడి చిరంజీవి, చిలుమల కృష్ణ దేవరాయలు, మండల అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్‌గా ఆర్ఎస్ చిత్రు బాధ్యతల స్వీకరణ



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన ఆర్ఎస్ చిత్రు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, పాలనాపరమైన అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలని, ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. పారదర్శకమైన పాలన అందిస్తూ జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ వర్ణ, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కల్లూరులో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన



**సత్తుపల్లి:** పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఈ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాఠశాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా పేద ప్రజల అభివృద్ధిలో రాజీ పడకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం కాగితాలకే పరిమితం కాకుండా చిత్తశుద్ధితో పూర్తి చేయడమే లక్ష్యమని అన్నారు. కల్లూరును నియోజకవర్గంగా చేయడం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని, రీఆర్గనైజేషన్ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని వివరించారు. రోడ్డు పనుల విషయంలో ఎవరూ నిరుత్సాహ పడవద్దని, భూమి ఇచ్చిన వారికి ప్రత్యామ్నాయంగా మరోచోట భూమి ఇవ్వడం జరుగుతుందని, ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. రోడ్డు పనులను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్



**ఆదిలాబాద్:** అగ్నిప్రమాదాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గోడపత్రికలు, కరపత్రాలను అగ్నిమాపక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఈ కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున అగ్నిమాపక శాఖ సూచించిన భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.జయరాం, ఎల్ఎఫ్ఎఫ్‌టి సుంగన్న, ఎఫ్ఎఫ్‌టి ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఆదిలాబాద్:** ఆదిలాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, 40వ వార్డు కౌన్సిలర్ చరణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చరణ్ గౌడ్ మాట్లాడుతూ నేటి కాలంలో రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను తిప్పికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజ్యాంగం ద్వారా సామాన్యుడికి ఓటు హక్కు, సమానత్వం కల్పించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ స్ఫూర్తిని రాబోయే రోజుల్లో మరింతగా చాటి చెబుతామని పేర్కొన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ఈ దేశ తలరాతను మార్చిన మహాశక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సంజయ్ గౌలి, మాజీ టీటీడీ మెంబర్ అనిల్, జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్, సీనియర్ నాయకులు సిరాజ్, మల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్



**నేరడిగొండ:** బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు. నేరడిగొండ మండల కేంద్రంలో మంగళవారం మండల అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన 'పండిత్ దీన్ దయాళ్ ప్రశిక్షణ మహా అభియాన్' కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పనిచేస్తూ బీజేపీ బలోపేతానికి పునరంకితం కావాలని అన్నారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల మేరకు అంత్యోదయ లక్ష్యంతో పని చేయాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో శిక్షణ తరగతులు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధవ్ రావు ఆమ్టే, గాదె శంకర్, బాబారావు పటేల్, తాటిపల్లి రాజు, జివి రమణ, బొండ్ల వెంకటస్వామి, రాజేశ్వర్, రంజిత్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



**తాండూర్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఆకుల వెంకటేష్ సర్పంచ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తన సొంత ఖర్చుతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణపల్లి లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీ సమస్యలను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లి గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకల మల్లేష్, సిద్ధం అశోక్, దేగ స్వామి, జంబోజల ప్రవీణ్, అన్నారపు శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొల్లూరి సంగీత, వార్డ్ సభ్యులు, కొత్తపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బోరిగామలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**ఇచ్చోడ:** మండలంలోని బోరిగామ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా జీవించాలని తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. సొంత నిధులతో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించిన ఆసిఫ్ ఖాన్‌ను దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పాలొగని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**భీంపూర్:** మండలంలోని గోన గ్రామంలో భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కమలాబాయి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముశ్రాన్ హైమ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉప సర్పంచ్ ముశ్రాన్ హైమ్మద్ మాట్లాడుతూ కుల, మత, జాతి వివక్షలకు తావులేకుండా అంబేద్కర్ ఆశయాల మేరకు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అంబేద్కర్ దళితుల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు భారతదేశ ప్రజలకు సమానత్వం, హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కార్తిక్, సయ్యద్ బాదర్, భీంరావు, పద్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఇచ్చోడ:** ఇచ్చోడ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదివాసీ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుమరం కొటేష్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఈగా వేణుమాధవ్ బాధ్యతల స్వీకరణ



**సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా టి.వేణుమాధవ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్ఈగా కొనసాగిన బి.బిక్షపతి ములుగు జిల్లా ఎస్ఈగా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో వేణుమాధవ్‌ను నియమించారు. వేణుమాధవ్ విద్యుత్ శాఖ కార్పొరేట్ కార్యాలయంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుండగా, సిరిసిల్లకు బదిలీపై వచ్చారు. గతంలో జనగామ జిల్లాలో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా సేవలందించారు. ఈ సందర్భంగా ఎస్ఈ వేణుమాధవ్ మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అలాగే విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**నేరడిగొండ:** మండలంలోని గుత్పాల గ్రామంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ పెందూర్ లక్ష్మిబాయి భీంరావ్, ఉప సర్పంచ్ లింగంపల్లి రమ సురేష్ మంగళవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను నమ్మి గెలిపించిన గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒడ్డేపల్లి సురేష్, గోడం జుగేందర్, దావుల శివయ్య, చుంచు రాజు, గుమ్ముల గణేష్, ఒడ్డేపల్లి ఛత్రపతి, భోగి ప్రశాంత్, మహిళలు దావుల పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణలో చురుకుగా పనిచేయాలి


### డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్



**ఆదిలాబాద్:** ఓటర్ల జాబితా సవరణలో చురుకుగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కళ్లు చెవుల్లా బీఎల్ఏ–2లుగా నియమితులైన నాయకులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రభుత్వం నియమించిన బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేయాలని అన్నారు. అర్హులైన వారికి కొత్త ఓటు హక్కు పొందేలా అవసరమైన దరఖాస్తు ఫారాలను నింపడంలో సహాయం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణలో నిబద్ధతతో, నిష్పక్షపాతంగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. చనిపోయిన వారి పేర్లను తొలగించడం, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉంటే వాటిని గుర్తించడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాత్నాల మండల కోఆర్డినేటర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉయిక అనసూయ, జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం తులసిదాస్, జామిని సర్పంచ్ పెందూరి ఇస్తారి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి 'దళిత రత్న' అవార్డు

### గాయ్ కాంబ్లే నాగ్నాథ్‌కు ఇంటి వద్దే అందజేత



**గుడిహత్నూర్:** గుడిహత్నూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గాయ్ కాంబ్లే నాగ్నాథ్‌కు 'దళిత రత్న' అవార్డు లభించింది. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన ఆయనకు ఈ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అధికారిక కార్యక్రమంలో అందజేయాల్సి ఉండగా, ఆరోగ్య సమస్యల కారణంగా ఆయన కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. ఈ నేపథ్యంలో అవార్డు ఆయన ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు, స్థానికుల సమక్షంలో గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల చేతుల మీదుగా నాగ్నాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాంగ్ సమాజం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గాడేకర్ పరుశురాం, ఆడే క్రాంతి, భివాజీ, సమీర్ ఉల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిరిసిల్లలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**సిరిసిల్ల:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కట్టుబడి పనిచేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితే తదితరులు హాజర య్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. రవాణా శాఖ రూపొందించిన రోడ్డు భద్రత పోస్టర్లను ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న 8 మంది జంటలకు రూ.2.50 లక్షల ప్రోత్సాహక బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మహనీయుల ఆలోచన విధానంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బీఆర్ అంబేద్కర్ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి సమానత్వానికి పునాది వేశారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగంలో మార్పులు తీసుకొస్తూ గురుకు లాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలు కూడా తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని ప్రజలకు సూచించారు. ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున ప్రజలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ నాగేంద్రచారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్‌డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగొండలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**నేరడిగొండ:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నేరడిగొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గాజుల నరేందర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే విలువలు దేశానికి దిక్సూచి లాంటివని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని అంబేద్కర్ చెప్పిన సందేశాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని "జై భీమ్" నినాదాలతో హోరెత్తించారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ చేయడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేయూత

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల:** రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ చేయూత అందిస్తోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండల కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా సంస్థల ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహించిన కుట్టు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ ప్రాంతానికి 400 కుట్టు మిషన్లను కేటాయించి మహిళలకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వివిధ వ్యాపార రంగాల్లో రుణ సదుపాయాలతో ప్రోత్సహిస్తున్నామని, కుట్టు శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫార్మ్‌ల తయారీకి మహిళలకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మహిళలకు రిజర్వేషన్ కల్పించారని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కుటుంబ యజమానులుగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. బ్యాంకు లింకేజీ ద్వారా సుమారు రూ.3వేల కోట్ల రుణ సదుపాయం కల్పించి మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మిషన్లు అందించామని, ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని కోరారు. అంతకుముందు చెన్నూర్ మండలం సోమనపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను మంత్రి పరిశీలించారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, అలీప్ సంస్థ సంయుక్త కార్యదర్శి కవిత రాజేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, రాంప్ ప్రాజెక్టు అధికారి మహమ్మద్ ఖాసీం, చెన్నూర్ తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ వినీత్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కృషి ఫలమే పదవులు



**గుడిహత్నూర్:** భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే తాను గ్రామ సర్పంచ్‌గా, ఒక పర్యాయం ఎంపీపీగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసి ప్రస్తుతం మళ్లీ గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నానని గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుటుంబ సభ్యుల పూర్తి సహకారంతో తాను ప్రజా సేవలో కొనసాగుతున్నానని తెలిపారు. ఇప్పటి వరకు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలకు మంచి చేసి వారి నుంచి పొందే ఆదరణలో ఉన్న ఆనందం మరే విషయంలో ఉండదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తన సమయమంతా ప్రజలకే కేటాయిస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మస్కే మాధవ్, ససానే మాధవ్, బుద్దె గోవింద్, కైలాష్, హర్షద్, మాతన్కర్ శంకర్, భలేరావు లక్ష్మణ్, బుద్దె రాజు, సచిన్ జొన్డ్లే, సునీల్, రాహుల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో 'తేజస్' ప్రభంజనం




ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కాలేజ్ చైర్మన్ సతీష్ రావు

**నార్తిమీడియా, కరీంనగర్ :** ఇంటర్ ఫలితాల్లో కొత్తపల్లి పట్టణంలోని తేజస్ జూనియర్ కాలేజ్, డిఫెన్స్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కాలేజ్ చైర్మన్ సీహెచ్.సతీష్ రావు తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీ ఫలితాల్లో వి.కార్తికేయ, బి.నివేధన్ 467, పి.సాయిచరణ్, బి.నితిన్ 466, బి.సాయితేజ, కె.నందకిశోర్ 465, సీఈసీలో వి.శ్రీచేతన్ 483, ఎం.వంశీనాయక్ 478, సీహెచ్.వరుణ్ తేజ్ 475, బైపీసీలో పి.ఆదిత్యనాయక్ 426 మార్కులు, సెకండియర్ ఎంపీసీలో ఎ.శ్రీవర్ధన్ 993, బి.రిషిత్యాదవ్ 992, ఎ.నందీశ్వర్ రెడ్డి, ఎం.వర్షిత్ 992, సీఈసీలో బి.రామ్ చరణ్ 972, వై.నవదీప్ 969, జి.రాజేందర్ 968, బైపీసీలో ఆర్.జగన్ 954 మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ అభినందించారు. తమ కాలేజ్ విద్యార్థులు ఇంటర్ తో పాటు ఆర్మీ, నేవీలోనూ అత్యధికంగా ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆయన వివరించారు.

## అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ కృషి మరవలేం: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..



**రామగుండం, ఏప్రిల్ 14:** అణగారిన వర్గాల కోసం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన కృషి మరవలేమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేమని అన్నారు. దూరదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, సీసీ హరీష్ పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..



**పెద్దపల్లి, ఏప్రిల్ 14:** డా . బిఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా పెద్దపల్లి మండలం కొత్తపల్లి సర్పంచ్ పేర్క రిబ్కా సంతోష్ ఆధ్యరంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జయంతి ఉత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను కొనియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిలరపు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేందర్ రావు, వార్డు సభ్యులు, ఉద్యగ బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన శ్రీనిధి ని సన్మానించిన కౌన్సిలర్ రాజు గౌడ్



**మంథని, ఏప్రిల్ 14:** మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించిన విద్యార్థిని పెంద్యాల శ్రీనిధి ని మంథని మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్ మంగళవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదివి కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మార్కులు సాధించడం గొప్ప విషయం అన్నారు. పెంద్యాల శ్రీనిధి ఉన్నత చదువులు చదివి మంచి సివిల్ సర్వెంట్ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గొబ్బురి వంశీ పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**గన్నేరువరం:** గన్నేరువరం మండల కేంద్రంలో మరియు మండల పరిధి గ్రామాలలో మంగళవారం మాదాపూర్ సర్పంచ్ మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గునుకుల కొండాపూర్ సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కాసింపేట పారువెల్ల గన్నేరువరం మండల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, సమానత్వం, న్యాయం, సామాజిక న్యాయానికి ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు అని అన్నారు, యువత అంబేద్కర్ గారి ఆలోచనలను ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మానకొండూర్ ఇంచార్జ్ నాయకులు ముత్యాల జగన్ రెడ్డి,విలాసారం రామచంద్రం, అరికాంతం అనిల్ రెడ్డి, బండి తిరుపతి. అటికం రామచంద్రం . భూమాడి సురేందర్ రెడ్డి, పుల్లెల రాము, వీరబోయిన వెంకటేష్,మచ్చ సాయి కృష్ణ. టేక్ అనిల్, సంధనవేణి ప్రశాంత్ యాదవ్, దొంగల జగన్ గాలిపల్లి శంకర్ విలాసారం రామ్ రంగనావేణి కుమార్ రంగనవేణి రాయమల్లు బండి గంగ్గయ్య బుర్ర శ్రీను గాలిపల్లి సతీష్ తదితరులు పలుగున్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం 135 వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని కేశవపట్నం అంబేద్కర్ విగ్రహానికి తాసిల్దార్ సురేఖ ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఆరేపల్లి ఓదెలు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్ మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,బసవయ్య గౌడ్ సర్పంచులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. . ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రహదారి భద్రత మన చేతుల్లోనే ఉందని, నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం వంటి ప్రాథమిక నియమాలు పాటించాలని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని తాడికల్ అంబాల్ పూర్ కరీంపేట మొలంగూర్ కన్నాపూర్ కల్వల గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు మండలంలోని కరీంపేట అంబేద్కర్ సంఘ భవనంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల అనిల్, గంట మైపాల్ , గొట్టే మధు,గోదావరి రాజేంద్రప్రసాద్ , కొయ్యడ పరుశరాములు కొయ్యడ కుమార్,దుర్గపు తిరుపతి, ఆకుబత్తిని విజయ్ కుమార్,రాసమల్ల శ్రీనివాస్, గరిగే ప్రభాకర్, మోరే రవి, గండికోట రవి, రాజకుమార్, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లిలో 'వీ హబ్' నైపుణ్య శిక్షణ కేంద్రంను ప్రారంభంచిన ఐటి మంత్రి శ్రీధర్ బాబు..



**పెద్దపల్లి, ఏప్రిల్ 14:** మహిళలు స్వయం శక్తితో ఎదిగి, పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోందని పెద్దపల్లి లో వీ హబ్ (WE HUB) మహిళా నైపుణ్యాల శిక్షణ కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఐటి,మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు ... పెద్దపల్లి జిల్లా కేంద్రం రంగంపల్లి లో 'వీ హబ్' నైపుణ్య శిక్షణ కేంద్రంను ప్రారంభంచిన ఐటి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు & వాణిజ్యం మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళలు కేవలం వస్తువుల తయారీదారులగానే కాకుండా, వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సాహం: స్వయం సహాయక సంఘాల (SHG) మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకుని, సొంతంగా వ్యాపారాలు ప్రారంభించేలా, బ్రాండింగ్ మరియు ప్యాకేజింగ్ , మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ప్యాకింగ్, బ్రాండింగ్ మరియు నాణ్యతా ప్రమాణాల (Quality Standards) మెరుగుదలపై నిపుణులచే అవగాహన కల్పిస్తారని అలాగే మార్కెటింగ్ నైపుణ్యాలు, వస్తువులను తయారు చేయడమే కాకుండా, వాటిని మార్కెట్‌లో ఎలా విక్రయించాలి, పోటీని ఎలా తట్టుకోవాలి అనే అంశాలపై మెళకువలు నేర్పిస్తారని మంత్రి అన్నారు..కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**బెజ్జంకి :** మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, ఉపాధ్యాయ, మేధావి సంఘాలు ఆయన సేవలను స్మరించుకొని ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో సర్పంచ్ బొల్లం శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఎస్సై బోయిని సౌజన్య హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన దేశానికి ఎనలేని సేవలు అందించి బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అందరికీ కూడా సమ న్యాయం కల్పించేలా రాజ్యాంగంలో ఎన్నో పొందుపరిచారన్నారు. ఈరోజు ఆయన మన ముందు లేకపోయినా మన గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ నిలిచి ఉంటారని ఆయన కీర్తిని కొనియాడారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని, ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు లింగాల నిర్మల లక్ష్మణ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్,బీజేపీ అధ్యక్షులు కొలిపాక రాజు, సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, సీపీఎం మండల కార్యదర్శి తిప్పరపు శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, మండల ఇంచార్జి చింతకింది పర్శరాములు,కొంపెల్లి రాజు, స్వేరో నాయకులు బోనగిరి ప్రభాకర్, బొర్ర సురేష్ కుమార్, ఉప్లెటి బాబు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

